www.tmedia.net.in
టీ-మీడియా
మెయిన్
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 226
పేజీలు : 4
మంగళవారం 17 మార్చి, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఇంధన ట్యాంక్‌పై డ్రోన్ దాడి

- భారీగా చెలరేగిన మంటలు
- దుబాయ్ ఎయిర్‌పోర్టు మూసివేత



**టీ మీడియా ,మార్చి 16, ఇరాన్ :**
ఇరాన్‌తో ఇజ్రాయెల్, అమెరికా యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్, అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్.. డ్రోన్ దాడుల ను తీవ్రతరం చేసింది. తన పొరుగుదేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. ఇవాళ (సోమవారం) తెల్లవారుజామున దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో డ్రోన్ దాడులు చేసింది. ఈ సందర్భంగా ఒక డ్రోన్ ఇంధన ట్యాంక్‌ను ఢీకొట్టడంతో భారీగా మంటలు చెలరేగాయి. దాంతో విమానాశ్రయంలోని అన్ని విమానాలను తాత్కాలికంగా నిలిపివేశారు. విమానాశ్రయాన్ని మూసివేసినట్లు దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు, ఎయిర్‌పోర్టు సిబ్బందికి సేఫ్టీ నోటీస్ జారీచేశారు. విమానాల స్టేటస్ తెలుసుకునేందుకు విమానయాన సంస్థలను సంప్రదించాలని ప్రయాణికులకు సూచనచేశారు. అంతేగాక పలు విమానాలను అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. ఇంధన ట్యాంక్‌కు అంటుకున్న మంటలను ఆర్పేందుకు దుబాయ్ సివిల్ డిఫెన్స్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. సమీపంలోని ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇంధన ట్యాంక్‌పై దాడి నేపథ్యంలో ఈ ప్రాంతంలోని కీలకమైన ఇతర మౌలిక సదుపాయాల వద్ద భద్రత పెంచినట్లు అధికారులు పేర్కొన్నారు.

# సగం మంది ఎమ్మెల్యేలు క్రిమినల్స్



## శాసనసభ్యులపై తీవ్రమైన నేరారోపణలు

- అసోసియేషన్ ఫర్ డెమెక్రాటిక్ రిఫార్మ్స్

**టీ మీడియా,మార్చి16, కోల్‌కతా :**
బంగాల్ శాసనసభ్యుల్లో సగం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు అసోసియేషన్? ఫర్? డెమెక్రాటిక్ రిఫార్మ్స్? సంస్థ వెల్లడించింది. ఇంకా సగం మంది కోటీశ్వరులు ఉన్నట్లు సోమవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. మొత్తం 294 ఎమ్మెల్యేల్లో 291మంది నేరాలు, ఆర్థిక, ఇతర విషయాలను పరిశీలించి దీనిని రూపొందించినట్లు వివరించింది.

ఇందులో 136 మంది (47 శాతం) ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు, మరో 109 మంది (37 శాతం) శాసనసభ్యులపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నట్లు తేలింది. 8 మంది ఎమ్మెల్యేలపై హత్య, మరో 29 మందిపై హత్యాయత్నానికి సంబంధించిన ఆరోపణలు ఉన్నాయని ఇందులో తెలిపారు. 22 మంది ఎమ్మెల్యేల్లో ఒక రేప్ కేసు సహా మహిళలపై నేరాలకు సంబంధించిన ఆరోపణలు ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇక పార్టీల ప్రకారం చూసుకుంటే 223 తృణముల్? కాంగ్రెస్? ఎమ్మెల్యేల్లో 92 మంది (41 శాతం)పై క్రిమినల్ కేసులు ఉన్నాయి. అదే 64 మంది బీజేపీ ఎమ్మెల్యేల అఫిడవిట్లు పరిశీలించగా అందులో 42మందిపై నేరారోపణలు ఉన్నాయి.

**152 మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులు**



మరోవైపు నేరాలతో పాటు శాసనసభ్యుల ఆస్తులను ఏడీఆర్? నివేదిక పేర్కొంది. 291 మందిలో దాదాపు 152మంది (52 శాతం) ఎమ్మెల్యేలు కోటీశ్వరులని ఏడీఆర్ పరిశీలనలో తేలింది. మొత్తం ప్రస్తుత శాసనసభ్యుల ఆస్తుల విలువ సుమారు రూ. 821.50 కోట్లు ఉంటుందని వెల్లడించింది. సగటున ఒక ఎమ్మెల్యే ఆస్తుల విలువ రూ. 2.82గా లెక్కగట్టింది. ఈ జాబితాలో బంగీపుర్? ఎమ్మెల్యే జాకీర్ హుస్సేన్? రూ. 67 కోట్లతో తొలి స్థానంలో ఉన్నారు. కస్బా ఎమ్మెల్యే అహ్మద్? జావేద్? ఖాన్? రూ. 32 కోట్లు, జోరసాంకో ఎమ్మెల్యే వివేక్ గుప్తా రూ. 31 కోట్లతో తర్వాతి స్థానాల్లో నిలిచారు.

**182 మంది ఎమ్మెల్యేలకు డిగ్రీ**

బంగాల్? శాసనసభలో 45 మంది మహిళలు, 246 మంది పురుషులు ఉన్నట్లు ఏడీఆర్ నివేదిక పేర్కొంది. ఇందులో 124 మంది (43 శాతం) వయసు 25-50 మధ్య ఉంటుందని, మిగిలిన 167 మంది (57 శాతం) వయసు 51-70 మధ్య ఉంటుందని చెప్పింది. వీరిలో 104 మంది (36 శాతం) ఎమ్మెల్యేలు 8-12 తరగతులు చదివినట్లు తెలిపింది. మరో 182 మంది (63శాతం) ఎమ్మెల్యేలు డిగ్రీ, ఆపైన చదివినట్లు వివరించింది.

**బంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు తొలి జాబితా ప్రకటించిన బీజేపీ**

మరోవైపు బంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే 144 మంది అభ్యర్థులతో దీపీ తొలి జాబితా ప్రకటించింది. కోల్‌కతాలోని భవానిపూర్ నుంచి సువేందు అధికారిని బరిలోకి దింపింది. గత ఎన్నికల్లో బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ నియోజకవర్గం నుంచే బరిలో నిలిచారు. దిలీప్ ఘోష్ ఖరగ్‌పూర్ సదర్ నుంచి, స్వపన్ దాస్‌గుప్తా కోల్‌కతాలోని రాస్‌బెహారీ నుంచి పోటీ చేయనున్నారు.
బంగాల్ అసెంబ్లీలో 294 స్థానాలు ఉండగా, మేజిక్ ఫిగర్ 148 సీట్లు. గత ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి 225 స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీపీకి 64 సీట్లు దక్కాయి. ఈ దఫా కమలం పార్టీ తీవ్రంగా ప్రచారం చేస్తుండటంతో ఏ పార్టీకి అధికారం దక్కుతుందనేది ఆసక్తిగా మారింది. కాగా ఓట్ల లెక్కింపు మే 4న ఉండనుంది. అటు 2021 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీకి చెందిన టీఎంసీ పార్టీ 215 సీట్లతో విజయం సాధించగా, బీజేపీకి 77 సీట్లు వచ్చాయి.



## డీలర్లు, డెలివరీ బాయ్‌ల 'కమర్షియల్' దందా

### రూ.5 వేల పైనే ధర పలుకుతోన్న బండ

**టీ మీడియా మార్చి 16, హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్రంలో పలు చోట్ల కమర్షియల్?? గ్యాస్? సిలిండర్ల కొరతతో బ్లాక్? మార్కెట్? దందా రోజురోజుకూ పెరుగుతోంది. ఈ మేరకు సిలిండర్? ధర ఆకాశాన్ని అంటుతోంది. కమర్షియల్?తో పాటుగా డొమెస్టిక్? సిలిండర్?కు సైతం డిమాండ్? పెరగడంతో రూ.4,500కు అమ్ముతున్నట్లు సమాచారం. క్యాంటీన్లు, రెస్టారెంట్లు తదితర వ్యాపారాలకు కమర్షియల్? గ్యాస్? సిలిండర్ల సరఫరాను అధికారికంగా నియంత్రిస్తుండటంతో కొందరు బ్లాక్? మార్కెట్? నుంచి విక్రయాలు చేస్తున్నారు. మరి కొందరు డీలర్?లు, పలువురు డెలివరీ బాయ్?లు, మధ్యవర్తుల ద్వారా సిలిండర్లు బ్లాక్? మార్కెట్లోకి చేరుతున్నట్లు సమాచారం. పంజాగుట్టలోని ఓ టీ దుకాణంలో గ్యాస్? అయిపోవడంతో యజమాని ఒక సిలిండర్? రూ.5000కు కొనుక్కొని దుకాణం నడిపిస్తున్నారు. రాజేంద్రనగర్?లోని ఓ ప్రైవేటు హాస్టల్?లో 40 మంది విద్యార్థులున్నారు. హాస్టల్?లో గ్యాస్? అయిపోవడంతో నిర్వాహకుడు కమర్షియల్? సిలిండర్? రూ.5600కు కొన్నారు. ఆ సిలిండర్? అయిపోయింది. ఇప్పుడు మరొక్కటి కొనేందుకు చూస్తే రూ.6500 ధర చెబుతున్నారు. ఇక చేసేది లేక కట్టెల పొయ్యితో వంట చేయిస్తున్నారు. అధికారిక ధర ఎంతంటే? : కమర్షియల్? సిలిండర్లు నాన్ ?సబ్సిడీ కావడంతో వీటి ధర కూడా ఎక్కువే అయిపోయింది. ఇక రెస్టారెంట్లు, హాస్టళ్లు వివిధ పరిశ్రమలకు 19 కిలోల కమర్షియల్? సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. అయితే వీటి రేటును ఆయిల్? కంపెనీలు అంతర్జాతీయ ధరల ఆధారంగా నిర్ణయిస్తాయి. దాని ఫలితమే ధరలు

మిగతా 4లో..

## ఆస్పత్రిలో భారీ అగ్నిప్రమాదం

### 10 మంది రోగులు మృతి

**టీ మీడియా మార్చి 16, కటక్ :**
ఒడిశాలోని కటక్ ఎస్‌సీబీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో 10 మంది రోగులు మృతి చెందారు. మరో 11 మంది గాయపడ్డారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతుల కుంటుబాలకు రూ.25 లక్షల ఎక్స్?గ్రేషియా ప్రకటించారు. అగ్నిప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, సోమవారం తెల్లవారుజామున 2:30 నుంచి 3 గంటల సమయంలో ఐసీయూలోని ట్రామా కేర్ డిపార్ట్?మెంట్?లో తొలుత మంటలు చెలరేగాయి. మంటలు చెలరేగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆసుపత్రి సిబ్బంది, పోలీసులు, రోగుల బంధువుల సహాయంతో ఐసీయూలో ఉన్న రోగులను ఇతర వార్డులకు తరలించారు. ఈ ప్రక్రియలో మొత్తం 23 మంది రోగులను ఇతర విభాగాలకు మార్చారు. రోగులను రక్షించే ప్రయత్నంలో 11 మంది ఆసుపత్రి సిబ్బందికి గాయాలు అయినట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదంలో ఏడుగురు రోగులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు ఇతర వార్డులకు తరలించే సమయంలో కాలిన గాయాలు లేదా ఊపిరి ఆడక మరణించారు.





**షార్ట్ సర్క్యూట్ కారణమనే అనుమానం**

ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఆరోగ్య శాఖ మంత్రి ముకేశ్ మహాలింగ్?తో కలిసి ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. అనంతరం విలేకర్లుతో మాట్లాడుతూ, ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగి ఉండొచ్చని తెలిపారు. ఐసీయూ, పక్కనున్న వార్డులు కూడా ఈ అగ్ని ప్రమాదానికి ప్రభావితమయ్యాయని ఆయన చెప్పారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు.

## పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తు పెట్టుకోవాలి

- విగ్రహాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు

**టీ మీడియా మార్చి 16, శాఖమూరు :**
రాజధాని అమరావతి పరిధిలోని శాఖమూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, మంత్రులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం మంత్రులతో కలిసి సీఎం చంద్రబాబు పొట్టి శ్రీరాములు స్మృతివనం నిర్మాణ పనుల్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, స్ఫూర్తికి మారు పేరు పొట్టి శ్రీరాములు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 58 రోజుల నిరాహారదీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారని తెలిపారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, స్టాట్యూ ఆఫ్ యూనిటీ తరహాలో ఏపీలో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ ఉందని వ్యాఖ్యానించారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తెలుగువారికి గుర్తింపు కూడా లేని రోజుల్లో తెలుగు వారి సత్తా చాటిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియడారు. ప్రాణాలను లెక్క చేయకుండా తెలుగు వారి రాష్ట్రం కోసం పోరాడారన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కేంద్రం నాంది పలికిందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఐదు దశాబ్దాల్లో అనునిత్యం అనేక విషయాల్లో పొట్టి శ్రీరాములు గాంధీజీ స్ఫూర్తితో పోరాడారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. భార్య, పిల్లలు చనిపోయిన తర్వాత బాధను దిగమింగి దేశం కోసం పోరాడారని ఉద్ఘాటించారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం 29 రోజుల నిరాహార దీక్ష చేశారని సీఎం తెలిపారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలన్నారు. రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్ర : తెలుగు జాతి గతంలోనూ ఇప్పుడూ అనేక సమస్యలు ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు



స్పష్టం చేశారు. ఆంధ్ర రాజధాని కర్నూలు, ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్?గా ఏర్పాటు చేసుకుని తెలుగు జాతి మనుగడ సాగించిందన్నారు. ఆ తర్వాత అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2019-24 మధ్య కాలంలో రాజధాని మూడు ముక్కలాటగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రాజధానులన్నవారు, అసలు రాజధానే లేని పరిస్థితి తెచ్చారని దుయ్యబట్టారు. ఇప్పుడు ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందుతోందన్నారు. తెలుగు జాతి వివిధ సమయాల్లో విడిపోయి ఉంది, వివిధ సందర్భాల్లో కలిసి ఉందన్నారు. తెలుగు జాతికి రెండు రాష్ట్రాలు ఉన్నాయని గుర్తు చేశారు. రాజధానితో గత పాలకులు ఆటలాడటం బాధేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ముందుగా ఎవ్వరూ గుర్తించని విధంగానే, ఇక్కడి రైతుల త్యాగాన్ని కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రైతుల త్యాగం ఓ స్ఫూర్తి, చరిత్ర అని గుర్తు చేసుకున్నారు. 2019-24 మధ్య కాలంలో రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్రని కొనియాడారు. అమరజీవి జలధార పేరుతో జలజీవన్ మిషన్ : భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు పొట్టిశ్రీరాములు అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలుగు జాతి ఉనికి కోసం ఆత్మార్పణ చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆంధ్రరాష్ట్రం స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవటానికి కారకులైన మహనీయుడిని స్మరించుకోవటం అందరి బాధ్యత అని అన్నారు. త్యాగానికి ప్రతిరూపంగా 58 అడుగుల విగ్రహం రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయటం గొప్ప విశేషమన్నారు. అమరజీవి జలధార పేరుతో జలజీవన్ మిషన్?ను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని పవన్‌కల్యాణ్ వెల్లడించారు. నీరు తాగే ప్రతి ఒక్కరూ పొట్టిశ్రీరాములు పేరును స్మరించుకోవాలనే ఈ పేరు పెట్టామన్నారు. దాదాపు రూ.10వేల కోట్లతో 7వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమరజీవి జలధార పేరుతోనే వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పొట్టి శ్రీరాములు వారసులతో కూర్చుని కార్యక్రమంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాజధాని నడిబొడ్డున 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన చంద్రబాబు, లోకేశ్?లకు పవన్‌కల్యాణ్ అభినందనలు తెలిపారు.


**పొట్టి శ్రీరాములు పేరుతో ప్రత్యేక కాయిన్**

మరణం లేని గొప్ప శక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం ఈ స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్ అని అన్నారు. తాను తెలుగువాడిని అని గర్వంగా చెప్పుకునే గౌరవం అందించిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని కొనియాడారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అనతికాలంలోనే పొట్టిశ్రీరాములు విగ్రహం అమరావతిలో ఏర్పాటు చేశామని తెలిపారు. పొట్టి శ్రీరాములు చరిత్ర భావితరాలు గుర్తు పెట్టుకునేందుకే ఈ భారీ విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని మంత్రి వివరించారు. నిస్వార్థ పోరాటం చేసిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని అన్నారు. వస్తే రాష్ట్రం, పోతే ప్రాణం అన్నట్లుగా నిరాహార దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రం సాధించారని గుర్తు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు కోసం తొలి అడుగు వేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ప్రపంచ చిత్ర పటాన్ని రూపొందించిన మర్కటర్ తరహాలో ఆంధ్ర రాష్ట్ర రూపానికి పొట్టిశ్రీరాములు కారకులయ్యారని తెలిపారు. పొట్టి శ్రీరాములు పేరుతో ప్రత్యేక కాయిన్ విడుదల చేసేందుకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామని మంత్రి లోకేష్ తెలిపారు. అనంతరం తపాలా శాఖ రూపొందించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పోస్టల్ కవర్?లను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేశ్‌లు ఆవిష్కరించారు. అమరావతి అభివృద్ధి, అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో చేపట్టబోయే కార్యక్రమాలపై ఏవీ ప్రదర్శించారు.

## 11 సీట్లకు రాజ్యసభ ఓటింగ్..

- ఏకగ్రీవంగా 26 మంది అభ్యర్థుల గెలుపు

**టీ మీడియా మార్చి 16, న్యూఢిల్లీ:**
ఖాళీగా ఉన్న రాజ్యసభ సీట్ల కోసం ఇవాళ ఎన్నికలు జరుగుతున్నాయి. సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్ జరగనున్నది. అయితే 10 రాష్ట్రాల్లో మొత్తం 37 సీట్లకు రాజ్యసభ ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ ఇప్పటికే 26 అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే కొత్త సభ్యుల కోసం కేవలం 11 సీట్లకు మాత్రమే ఇవాళ ఓటింగ్ జరుగుతోంది. బీహార్, హర్యానా, ఒడిశా రాష్ట్రాల్లో ప్రస్తుతం ఓటింగ్ కొనసాగుతోంది. బీహార్‌లో అయిదుగురు, ఒడిశాలో నలుగురు, హర్యానాలో రెండు సీట్ల కోసం ఎన్నిక జరుగుతోంది. ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల్లో ఏడుగురు బీజేపీ, అయిదుగురు కాంగ్రెస్, టీఎంసీ నలుగురు, డీఎంకే నుంచి ముగ్గురు ఉన్నారు. శివసే, ఆర్పీఐ, ఎన్సీ, ఎన్సీపీ ఎస్పీ, అన్నాడీఎంకే, యూపీపీఎల్ పార్టీల నుంచి ఒక్కొక్కరు నెగ్గారు. రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖుల్లో శరద్ పవార్, అభిషేక్ సింఘ్వీ, తిరుచ్చి శివ, వినోద్ తవడే ఉన్నారు. అయితే బీహార్ నుంచి ఆ రాష్ట్ర సీఎం నితీశ్ కుమార్ కూడా రాజ్యసభ ఎన్నికల్లో పోటీపడుతున్నారు. తమిళనాడు నుంచి ఆరుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తిరుచ్చి శివ, తందిదురై ఆ జాబితాలో ఉన్నారు.



## ఈనెల 20న రాష్ట్ర బడ్జెట్

### 31 వరకు సమావేశాలు


**టీ మీడియా ,మార్చి 16, హైదరాబాద్ బ్యూరో**
స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం ముగిసింది. బీఏసీ సమావేశంలో భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, హరీశ్‌రావు, కేపీ వివేకానందగౌడ్, బీజేపీ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి, అక్బరుద్దీన్ (ఎంఐఎం), కూనంనేని సాంబశివరావు (సీపీఐ) పాల్గొన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్ని రోజులు నిర్వహించాలనే విషయంపై చర్చించారు.

**ఆదివారాలు కూడా సమావేశాలు కొనసాగించాలి**

ఈ నెల 20న అసెంబ్లీలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ నెల 23, 24, 25, 26 తేదీల్లో బడ్జెట్‌పై సాధారణ చర్చ, పద్దులపై చర్చ జరగనుంది. రేపు, ఎల్లుండి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఈ నెల 31 అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తుంది.
ఆదివారాలు కూడా సమావేశాలు కొనసాగించాలని ఇతర పార్టీల అభిప్రాయం వ్యక్తం చేశాయి. ఉగాది, రంజాన్, శ్రీరామనవమి మినహా అన్ని రోజులు నడపాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు.

**నిరసనకు కూడా అవకాశం ఇవ్వాలి**

బీఏసీ సమావేశం అనంతరం పలువురు నేతలు మాట్లాడారు.



తెలంగాణ తల్లి విగ్రహ ప్రారంభోత్సవానికి తమని ఆహ్వానించలేదని హరీష్ రావు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు 30

మిగతా 4లో..

# ద్వారకా తిరుమలలో నకిలీ టికెట్ల వ్యవహారం

- అవుట్ సోర్సింగ్ ఉద్యోగి తొలగింపు

**టీ మీడియా మార్చి 16, ద్వారకా తిరుమల :**

ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీవారి ఆలయంలో నకిలీ దర్శనం టిక్కెట్ల వ్యవహారం బట్టబయలైంది. స్కానింగ్ పాయింట్ వద్ద కొన్ని దర్శనం టికెట్లు స్కాన్ కాకపోవడం వల్ల ఈ వ్యవహారం బయటపడింది. దేవస్థానం ఏఈవో కుమారుడే అక్రమాలకు పాల్పడటంతో ఈ వ్యవహారం సర్వత్రా చర్చనీయాంశమైంది.

టికెట్లు స్కాన్? చేసి దర్శనానికి : దేవస్థానాల్లో దర్శనానికి వచ్చే భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తుంటారు. అలానే శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులు కౌంటర్?లో టికెట్లు తీసుకుని వాటిని స్కానింగ్ పాయింట్ వద్ద భద్రతా సిబ్బందికి ఇస్తారు. భద్రతా సిబ్బంది ఆ టికెట్లను స్కాన్ చేసి భక్తులను క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు.



**స్కాన్? కాని దర్శన టికెట్లు**

అయితే ద్వారకా తిరుమల శ్రీవారి ఆలయంలో ఏఈవోగా పని చేస్తున్న రమణరాజు కుమారుడు రాజు దేవస్థానంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో రూ.200 దర్శనం టికెట్లు విక్రయించే కౌంటర్లో ఆదివారం విధులు నిర్వహించాడు. ఇక్కడ భక్తులు రూ.200 టికెట్లు తీసుకుని స్కానింగ్ పాయింట్ వద్ద సెక్యూరిటీ సిబ్బందికి ఇచ్చారు. ఆ టికెట్లు స్కాన్ కాకపోవడంతో ఈ విషయాన్ని సెక్యూరిటీ గార్డు ఆలయ ఏఈవో, సూపరింటెండెంట్‌కు తెలియజేశాడు. దీంతో వారు అప్రమత్తమై వెంటనే విచారణ చేపట్టారు.

**61 నకిలీ టికెట్లు:** ఎందుకు స్కాన్? అవ్వడం లేదనే అనుమానం వచ్చి అధికారులు కంప్యూటర్?లో పరిశీలించారు. దీంతో అసలు కథ బయటపడింది. ఈ టికెట్లు దేవస్థానంలో ఉపయోగించే సాఫ్ట్?వేర్? నుంచి ప్రింట్? అయ్యి వచ్చినవి కాదని తేలింది. కాగా ఈ టికెట్లన్నీ స్కానింగ్? పాయింట్? వద్ద స్కాన్? చేసి చూశారు. అందులో 61 టికెట్లు స్కాన్? కాలేదు, అలానే అవి నకిలీ టికెట్లుగా అధికారులు గుర్తించారు.

**అధికారులు ఎలా గుర్తించారు?**

అయితే సహజంగా మనం ఆన్?లైన్?లో ఏదైనా కొనుగోలు చేసినా లేదా బిల్? చేసినా ప్రతి సంస్థకు ఒక యునీక్? కోడ్? ఉంటుంది. అది ఉంటేనే అవి చెల్లుబాటు అవుతాయి. అలానే ద్వారకా తిరుమల శ్రీవారి ఆలయంలోనూ వారు ఉపయోగించే సాఫ్ట్?వేర్?కు ఒక కోడ్? ఉంది. దేవస్థానం సాఫ్ట్?వేర్? ద్వారా ప్రింట్ తీసిన టికెట్లపై పిఓఎస్-3 అని ఉంటుంది. కానీ అధికారులకు పట్టుబడ్డ నకిలీ టికెట్లపై పీవోఎస్-1 అని ఉంది. స్కానింగ్? సాఫ్ట్?వేర్?లో కోడ్?ను ముందే ఫీడ్? చేసి పెట్టడంతో నకిలీ టికెట్లపై ఉన్న కోడ్?ను మిషన్? గుర్తించక అవి స్కాన్? కాలేదు, దీంతో అవి నకిలీవని తేలింది.

**టికెట్లు ఎలా ప్రింట్ చేశారు**

ఈ నకిలీ టికెట్లపై పూర్తి స్థాయిలో విచారణ జరపగా టికెట్లు ప్రింటింగ్? భాగోతం బయట పడింది. అయితే కౌంటర్?లో ఉన్న ఆ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సొంతంగా తయారు చేసిన నకిలీ టిక్కెట్లను పెన్ డ్రైవ్?లో కాపీ చేసుకొచ్చి టిక్కెట్ల కౌంటర్లో కంప్యూటర్ ద్వారా ప్రింట్ తీసి భక్తులకు విక్రయిస్తున్నట్లు తేలింది. ఒక్క రోజులోనే 61 రూ.200 నకిలీ దర్శనం టిక్కెట్లను విక్రయించాడంటే ఇప్పటి వరకు ఎన్ని టిక్కెట్లు విక్రయించాడోనన్న అనుమానం వ్యక్తమవుతుంది.

**విధుల నుంచి తొలగింపు**

ఈ వ్యవహారంపై ఆలయ ఈవో భద్రాజీ విచారణ జరిపి దీనికి కారణమైన దేవస్థానం అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజుని విధుల నుంచి తొలగించారు. ఈ విషయంపై ద్వారకా తిరుమల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు తెలుస్తుంది.

## కూతురి టెన్త్ పరీక్షలు

- గుడికి వెల్దామని బయలుదేరారు



**టీ మీడియా మార్చి 16, శ్రీనగర్ :**

శ్రీనగర్ కు చెందిన రామకృష్ణ కూతురు స్వప్న పదో తరగతి చదువుతోంది. పరీక్షలకు బాగా ప్రిపేర్ అయ్యింది. సోమవారం నుంచి పరీక్షల ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో తన చిట్టి తల్లికి ఆ దేవుడు ఆశీస్సులు పొందాలని.. కూతురు స్వప్నతో బయలుదేరాడు తండ్రి రామకృష్ణ.. ఆదివారం సింహాచలం ఆలయానికి టూ వీలర్ పై ఇద్దరూ సరదాగా వెళ్తున్నారు. బీహెచ్పీవీ హైవేపై సిగ్నల్ పాయింట్ వద్ద ఆగారు. మారికవలసకు చెందిన సతీష్ ఇటీవల వివాహం నిశ్చయమైంది. వచ్చే నెలలో పెళ్లి. ఆదివారం తెల్లవారే టూవీలర్ పై సొంత పనుల కోసం బయలుదేరాడు. హైవేపై వెళుతూ.. బీహెచ్పీవీ సిగ్నల్ పాయింట్ దగ్గర ఆగాడు. కొద్ది క్షణాల్లోనే.. గ్రీన్ సిగ్నల్ పడగానే ఎవరికి వారు తమ గమ్యస్థానాలకు బయలుదేరారు. ఇంతలో ఓ ట్రాలర్ లారీ.. వెనుక వైపు నుంచి హై స్పీడ్ గా దూసుకొచ్చింది. సిగ్నల్ పాయింట్ వద్ద ఆగి ఉన్న వాహనాలపై దూసుకెళ్లింది. రెప్పపాటులో జరిగిన ఈ ఘటనతో.. ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. వారిలో ఒకరు గాయపడ్డారు. అప్పటివరకు తనతో సరదాగా మాట్లాడుతున్న తండ్రి.. కూతురు కళ్ళముందే విగతాజీవిగా మారిపోవడంతో ఆ యువతి కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. మరో కుటుంబంలో పెళ్లి బాజాలు మోగాల్సిన సమయంలో విషాదం అలుముకుంది.ఆదివారం ఉదయాన్నే ఓ మృత్యుశకటం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. టెన్త్ పరీక్షలు రాయాల్సిన ఓ బాలిక తండ్రిని.. వచ్చే నెల పెళ్లి కావలసిన ఒక యువకుడిని బలి తీసుకుంది. విశాఖలో బీహెచ్పీవీ కూడలి హైవే వద్ద ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.

గాజువాక నుంచి ఎన్ఏడీ వైపు వెళ్తున్న టిప్పర్ లారీ.. సిగ్నల్ పడినా ఆగకుండా ముందుకు దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఆగి ఉన్న మూడు ద్విచక్ర వాహనాలు, ఒక కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలపై ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.., మరో ద్విచక్ర వాహనంపై ఉన్న యువతి తృటిలో తప్పించుకుంది. తీవ్ర గాయాలయ్యాయి.శ్రీనగర్ లో నివసిస్తున్న గాజువాక వరుణ్ మోటార్స్ సూపర్వైజర్ రామకృష్ణ.. తన కుమార్తె స్వప్న పదవ తరగతి చదువుతోంది. సోమవారం నుంచి పరీక్షల సందర్భంగా సింహాచలం దైవదర్శనానికి ఆదివారం ఉదయం వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు. ట్రాలర్ ఢీకొనడంతో స్వప్న కుడివైపు పడిపోగా.. రామకృష్ణ ఎడమవైపు పడి లారీ చక్రాల కింద నలిగి మృతి చెందారు.

## గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

### రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరికి సర్పంచ్ బాలచందర్ వినతి



**టీ మీడియా, మార్చి 16, ముదిగొండ**

మండలంలోని వెంకటాపురం గ్రామానికి ఓ కార్యక్రమానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరిని వెంకటాపురం గ్రామ సర్పంచ్ కందుల బాలచందర్, తదితరులు ఆమెను మర్యాదపూర్వ కంగా కలిశారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నుండి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఆమె పీఏతో మాట్లాడి ఆమె తన డైరీలో రాయించారు. తప్పనిసరిగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**టీ మీడియా, మార్చి 16, పెబ్బేరు:**

పెబ్బేరు మండలంలోని పేంచికలపాడు గ్రామంలో నిర్వహించిన పిపిఎల్-9 క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన మునిసిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయి శారీరకంగా దృఢంగా ఉండటానికి దోహదం చేస్తాయి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండటానికి సహాయపడతాయి అని మాట్లాడారు. కార్యక్రమంలో పేంచికలపాడు సర్పంచ్ జయన్ననాయుడు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రణధీర్ రెడ్డి ,శివకుమార్ ,నరేష్, గోవింద్, సింగోటం శ్రీనివాస్, గౌడ్ గ్రామస్తులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో సన్మానం



**టీ మీడియా, మార్చి 16 ,పెబ్బేరు:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బునియాదిపురం గ్రామంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు నిరంతరంగా అందిస్తున్న ఎం పి హెచ్ వర్కర్లు అలివేలమ్మ, కురుమన్న, అశోక్, చేసిన సేవలను గుర్తించి శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి ,వార్డ్ మెంబర్లు అలీ మాబు రమేష్ ,గుడిసే రాజు, వనం సహదేవుడు ,వనం నాగరాజు, సురేష్ ,గోవిందు ,చిన్న రాముడు ,శివ , గ్రామ మహిళలు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్నివిజయవంతం చేశారు. ఆరోగ్యం సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## డాక్టర్ శ్రీ ప్రియ ఆధ్వర్యంలో వ్యాధి నివారణ టీకాలు



**టి మీడియా,మార్చి 16,ఎండపల్లి:**

మండల లోని శానబండ గ్రామంలో సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం నిర్వహించారు.ఈ శిబిరంలో పశు వైద్య సిబ్బంది గ్రామంలోని 43 ఆవులు,26 ఎడ్ల కు గేదెలకు టీకాలు వేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాదం భాస్కర్ మాట్లాడుతూ.. పశువులకు సోకే ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ పొందేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత టీకా సౌకర్యాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తదానంతరం డా శ్రీ ప్రియా మాట్లాడుతూ..సకాలంలో టీకాలు వేయించడం వల్ల పశువుల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా,రైతుల కు అనవసరమైన వైద్య ఖర్చులు తగ్గి డబ్బు వృధా కాకుండా ఉంటుందని రైతులకు సూచించారు.కార్యక్రమంలో, వైద్య సిబ్బంది ఎల్.ఎస్.ఏ రాజేందర్, ఓ.ఎస్ నవీన్, కె.పి.లక్ష్మికుమార్.ప్రజాప్రతినిధులు,అధికారులు,ఉప సర్పంచ్ కదారి రజిత,గ్రామ కార్యదర్శి మారుతి,వార్డు సభ్యులు గాదం శ్రావణ్ కుమార్, శంకరయ్య,రవి,మల్లేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్కు వ్యతిరేకంగా ధర్నాకు మద్దతు

- అధ్యక్షుడు సతీష్ యాదవ్




**టీ మీడియా, మార్చి 16, వనపర్తి బ్యూరో :**

ఏదుల మండలంలో తలపెట్టిన గొల్లపల్లిబి చీర్కపల్లి. రిజర్వాయర్ కు వ్యతిరేకంగా అఖిలపక్ష పోరాట కమిటీ చేస్తున్న ధర్నాకు మద్దతు పలికిన అఖిలపక్ష ఐక్యవేదిక. 78 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న గొల్లపల్లి బి చీర్కపల్లి నిర్వాసితులకు సంఘీభావం తెలపడానికి వెళ్లిన అఖిలపక్ష ఐక్యవేదికకు ఉదయం 9 గంటలకే అక్కడ టెంట్ లో నిర్వాసితులు ధర్నా చేయడాన్ని చూసి ఆశ్చర్యపోయామని, ఇంత ఉదయమే ధర్నాలో కూర్చున్న వారి పట్టుదలకు , బాధను చూసి చలించి పోయామని, పక్కనే ఏదుల రిజర్వాయర్ ఉన్నందున మరొక రిజర్వాయర్ అవసరం లేదంటున్న ఆరు గ్రామాల ప్రజలతో ఎమ్మెల్యే , కలెక్టర్ చర్చించి సమస్య పరిష్కరించాలని, అలాగే ప్రభుత్వానికి నివేదించాలని. పక్కనే ఉన్న ఏదుల రిజర్వాయర్ ఉమ్మడి మండలాలకు వనపర్తి జిల్లాకు సరిపోతుందని పక్క పక్కనే రెండు రిజర్వాయర్లు ఉండకూడదని గత ప్రభుత్వంలో ఈ రిజర్వాయర్ ముందుకు తెచ్చిన అప్పటి సీఎం ఇంజనీర్లు వద్దనడంతో దాన్ని వెనక్కి తీసుకున్నారని, మరి మీరు ఎందుకు ముందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. అవసరమైతే తూము ద్వారా నీటిని మళ్లించొచ్చని నిపుణులు తెలుపుతున్నారని అలా కాకుండా ముందుకు వెళితే ప్రజలు ఆరోపించినట్లు కమిషన్లకే ప్రాధాన్యత ఇస్తున్నట్టుగా తేటతెల్లమవుతుందని ఆరోపించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, బి.ఎస్.పి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మైబుస్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు రవి, బీసీ సంఘం నాయకులు పుట్టపాక బాలు, చీర్కపల్లి గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక కమిటీ అధ్యక్షులు రాములు, చీరకపల్లి, గొల్లపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# భర్తతో గొడవ.. కోపంతో భార్య ...

- 14 నెలల పసికందు హత్య

**టీ మీడియా మార్చి 16, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ నగరంలోని గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గోల్కొండలోని రిసాల్ బజార్ ప్రాంతంలో తల్లి చేతిలోనే 14 నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అమీర్ అలీ అనే ఆటో డ్రైవర్ తన భార్య గౌసియా బేగం (23)తో కలిసి రిసాల్ బజార్‌లో నివసిస్తున్నారు. ఈ దంపతులకు ఉమ్మె ఐమన్ అనే 14 నెలల పాప ఉంది. అయితే, దంపతుల మధ్య గత కొంతకాలంగా తరచూ కుటుంబ కలహాలు జరుగుతున్నట్లు సమాచారం.. ఈ క్రమంలోనే.. రంజాన్ పండుగ నేపథ్యంలో పండుగ దుస్తుల విషయమై భర్త-భార్యల మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. ఆ గొడవ తీవ్రంగా మారడంతో కోపోద్రిక్తురాలైన గౌసియా బేగం తన 14 నెలల కుమార్తెను దిండుతో ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దారుణ ఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం సుమారు 4:00 గంటల నుండి 5:00 గంటల మధ్య జరిగినట్లు పేర్కొంటున్నారు.ఘటన జరిగిన వెంటనే చిన్నారి తండ్రి అమీర్ అలీ, ఆమె తాత కలిసి బాలికను చికిత్స కోసం వెంటనే ఇండో-యూఎస్ హాస్పిటల్‌కు తరలించారు. అయితే అక్కడి వైద్యులు బాలికను పరీక్షించగా.. అప్పటికే ఆమె మృతి చెందినట్లు ప్రకటించారు. చిన్నారి మృతి వార్త కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఇక ఘటన అనంతరం సుమారు సాయంత్రం 5:10 గంటల సమయంలో గౌసియా బేగం స్వయంగా గోల్కొండ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. ఆమె లొంగిపోవడంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణలో దంపతుల మధ్య కుటుంబ కలహాలే ఈ దారుణానికి కారణమై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.అయితే అసలు కారణాలు ఏమిటి, ఘటనకు దారితీసిన పరిస్థితులు ఏవీ అన్న విషయాలను పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై గోల్కొండ పోలీసులు కేసు నమోదు చేసి నిందితురాలిని కస్టడీలోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. కుటుంబ కలహాలు ఎంతటి విషాదానికి దారితీస్తాయో ఈ ఘటన మరోసారి గుర్తుచేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పసికందు మృతితో రిసాల్ బజార్ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. పోలీసులు ఈ ఘటనకు సంబంధించిన అన్ని కోణాలను పరిశీలిస్తూ పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.



## బిడ్డను చంపి ఆత్మహత్య చేసుకున్న తల్లి

**టీ మీడియా ,మార్చి 16, మందమర్రి:**



ఇద్దరు పిల్లను చంపేందుకు ప్రయత్నించి.. వారు చనిపోయారనుకొని తర్వాత ఆ తల్లి కూడా ఆత్మహత్య చేసుకున్న ఘటన మంచిర్యాల జిల్లా మందమర్రిలో వెలుగు చూసింది. నగరంలోని రెండో జోన్ కాలనీకి చెందిన వీర వేని- సత్యనారాయణ దంపతులకు ఇద్దరు సంతానం. ఇందులో కూతురైన నాగ సత్యవాణిని హైదరాబాద్‌లోని బోరబండకు చెందిన మురళీవేణుకు ఇచ్చిన 2019లో పెళ్లి జరిపించారు తల్లిదండ్రులు.ఈ దంపతులకు ప్రస్తుతం ఇద్దరు సంతానం ఉన్నారు. అందులో కుమారుడు రుద్రాక్ష్(5), కూతురు తన్విక(2) ఉన్నారు.అంతా సాఫీగా సాగుతుంది అనుకన్న సందర్భంలో సత్యవాణి సంచలన నిర్ణయం తీసుకుంది. తన ఇద్దరు పిల్లల గొంతు నులిమి చంపేసే ప్రయత్నం చేసింది. తల్లి దాడిలో కూతురు తన్విక అపస్మారక స్థితిలోకి వెళ్లిపోగా, కొడుకు రుద్రాక్ష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఇక ఇద్దరు పిల్లలు చనిపోయారనుకున్న తల్లి కూడా ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే అప్పుడే ఇంటికొచ్చిన భర్త ఫ్యాన్‌కు వేలాడుతున్న భార్యను చూసి షాక్ అయ్యాడు. అదే రూమ్‌లో అపస్మారక స్థితిలో పడి ఉన్న కూతురు తన్వికను వెంటనే హాస్పిటల్‌కు తరలించాడు. ప్రస్తుతం బాలిక హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది.ఇక జరిగిన విషయాన్ని మురళి భార్య కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తెలియజేశాడు. అది విన్న వాణి కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్ చేరుకొని వాణి, రుద్రాక్ష్ మృతదేహాలను సొంతూరికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. తల్లి కొడుకులకు ఒకేసారి అంత్యక్రియలు నిర్వహించాల్సి రావడంతో అటు వాణి, ఇటు మురళి కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఇదిలా ఉండగా వరకట్నం వేధింపుల కారణంగానే తన చెల్లి చనిపోయిందని.. తన మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని వాణి సోదరుడు, బంధువులు ఆరోపించారు. ఈ నెల 13న రాత్రి 8.30 గంటల సమయంలో తన సోదరి వాణి వీడియో కాల్లో తనతో మాట్లాడిందని, పిల్లలను సైతం చూపించిందని అమె సోదరుడు తెలిపాడు. ఇది జరిగిన గంట తర్వాత వేణు ఫోన్ చేసి ఇద్దరు పిల్లలను చంపి వాణి కూడా ఆత్యహత్యకు పాల్పడిందని చేశారన్నాని పేర్కొన్నాడు. మురళీవేణుకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చాక ఇబ్బందులు పెట్టేవాడని తెలిపారు.తన చెల్లితోపాటు అల్లుడు మృతి పట్ల అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

## నిత్యాన్నదాన కేంద్రం ప్రారంభం

- టీటీడీ ఆధ్వర్యంలో ఏర్పాటు



**టీ మీడియా మార్చి 16, ఒంటిమిట్ట :**

కడప జిల్లాలోని ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయంలో భక్తుల కొరకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఉచిత అన్నదాన వితరణ కేంద్రాన్ని ప్రారంభించింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఒంటిమిట్టలో నిత్యాన్నదాన కేంద్రాన్ని లాంఛనగా ప్రారంభించారు. అక్కడ కూర్చున్న భక్తులకు ఛైర్మన్, కలెక్టర్, ఎస్పీలు అంతా కలిసి భోజనం వడ్డించారు.భక్తులతో పాటు టీటీడీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్, అధికారులు అన్నదాన కేంద్రంలో స్వయంగా భోజనం చేశారు. గత ఏడాది రాములోరి కళ్యాణానికి సీఎం చంద్రబాబు వచ్చిన సందర్భంగా ఇక్కడ కూడా తిరుమల తరహాలో నిత్య అన్నదాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని టీటీడీ అధికారులను ఆదేశించింది.సీఎం సూచనల మేరకు ఇప్పుడు బ్రహ్మోత్సవాలు మరో వారం రోజుల్లో ప్రారంభమవుతున్న క్రమంలో టీటీడీ ఒంటిమిట్టలో నిత్యాన్నదాన కేంద్రాన్ని ప్రారంభించింది. అనంతరం కళ్యాణం జరిగే వేదిక ప్రాంగణాన్ని బీఆర్ నాయుడు పరిశీలించారు. ఏప్రిల్ ఒకటిన జరిగే ఒంటిమిట్ట సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నామని ఛైర్మన్ తెలిపారు.ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ఉచితంగా రూ.50 విలువ చేసే లడ్డూను టీటీడీ తరపున ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. గతేడాది సీతారాముల కళ్యాణం జరిపించినప్పుడు 80 వేల మంది వచ్చారని అలానే ఈ సంవత్సరం సుమారు లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ యంత్రాంగం, అధికారులు కలిసికట్టుగా పని చేస్తున్నారని బీఆర్ నాయుడు చెప్పారు.

## అమెరికాలో వరంగల్ వాసి మృతి



**టీ మీడియా మార్చి 16, వరంగల్ :**

అమెరికాలో వరంగల్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తాడిపత్రి రాకేశ్ (40) మృతిచెందాడు. భారతీయ కాలమానం ప్రకారం.. ఆదివారం సాయంత్రం రాకేశ్ గుండెపోటుతో మరణించాడు.రాకేశ్‌కు 2014లో కరీంనగర్‌కు చెందిన తేజస్వినితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఉద్యోగరీత్యా అమెరికాకు వెళ్లిన రాకేశ్.. కుటుంబంతో కలిసి వర్జీనీయాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడ్డాడు. పదేళ్లుగా విదేశాల్లో ఉంటూ ఉన్నత స్థితికి చేరుకున్న రాకేశ్.. చిన్నవయసులోనే గుండెపోటుతో మరణించాడనే వార్త వరంగల్‌లోని అతని స్వగృహంలో విషాదఛాయలను నింపింది.

## తీర్పు అనుకూలంగా ఇస్తే న్యాయం..

- లేకుంటే అన్యాయమా.. :ఢిల్లీ హైకోర్టు




**టీ మీడియా మార్చి 16, న్యూఢిల్లీ:**

ఢిల్లీ మద్యం కుంభకోణంపైఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐలో సవాల్ చేసింది. 23 మంది ప్రతివాదులకు నోటీసులిచ్చినట్లు సీబీఐ కోర్టుకు తెలిపింది. కౌంటర్ దాఖలుకు ప్రతివాదులు కనీసం 4 వారాలు గడువు కోరారు. సీబీఐ తరుపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతావాదనలు వినిపించారు. ప్రత్యేక కోర్టు అన్యాయమైన తీర్పు ఇచ్చిందని తుషార్ మెహతా పేర్కొన్నారు.రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పుపై తుషార్ మోహతా స్టే కోరారు. స్టే ఇవ్వలేని పక్షంలో కోర్టు ఉత్తర్వులు అమలులోకి రాకుండా చూడాలని తుషార్ కోరారు. తుషార్ మెహతా వాదనలను ప్రతివాదుల తరుపు న్యాయవాదులు తప్పుబట్టారు. 'తీర్పు అనుకూలంగా ఇస్తే న్యాయం, లేకుంటే అన్యాయమా?' అని ప్రతివాదులు ప్రశ్నించారు. లిక్కర్ కేసుతదుపరి విచారణను జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ఏప్రిల్ 6న విచారణకు వాయిదా వేశారు. లిక్కర్ పాలసీ కేసులో ఫిబ్రవరి 27న ట్రయల్ కోర్టు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవితతో సహా 20 మందిని విడుదల చేసింది.




## పతనమైన అరటి ధరలు

- కలెక్టరేట్ ఎదుట రైతుల ఆందోళన

**టీ మీడియా మార్చి 16, అనంతపురం :**

గల్ఫ్ దేశాల్లో జరుగుతున్న యుద్ధ ప్రభావం ఉమ్మడి అనంత జిల్లాలోని అరటి రైతులపై పడింది. 9 రోజుల క్రితం వరకు రాకెట్ వేగంతో దూసుకెళ్లిన అరటి ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. ఏపీలో పండించే ' ఎ' గ్రేడ్ రకం అరటికి ఉత్తర భారతదేశంతోపాటు గల్ఫ్ దేశాల్లో చక్కని డిమాండ్? ఉంది. ప్రస్తుతం యుద్ధం ప్రభావంతో భారీగా పతనం అవుతున్న ధరలపై అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అందుకే అరటి రైతులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు.అనంతపురం జిల్లాలో అరటి పంటను కొనే దిక్కులేకుండా పోయిందంటూ అన్నదాతలు కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అరటి ధరలు రూ.6,000 లకు పడిపోయినందుకు నిరసనగా రైతులు, అరటి గెలలను కలెక్టరేట్ గేటు ఎదుట కుప్పపోసి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. నెల రోజుల క్రితం వరకు టన్ను అరటి రూ. 23,000 కు విక్రయించగా, ప్రస్తుతం కేవలం రూ. 6,000లకు కూడా అడిగే దిక్కులేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.పెద్ద ఎత్తున రైతుల నినాదాలు: దీనికితోడు నెల రోజుల క్రితం ధరలతో కేవలం 40 శాతం మంది రైతులే పంటను విక్రయించారని, ఇంకా 60 శాతం పంట తోటలోనే ఉందని, కొనుగోలు చేసే వ్యాపారులు తోటవైపు కన్నెత్తి చూడటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల నుంచి అరటిని కనీసం రూ.15,000లకు అయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అరటిని తమ వద్ద నుంచి కొనుగోలు చేసి మధ్యాహ్న భోజనం అందించే పాఠశాలల్లో, అంగన్?వాడీ కేంద్రాల్లో పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. అరటి రైతుకు కనీస మద్దతు ధర ఇవ్వాలంటూ అన్నదాతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.మన దేశం నుంచి అరటి ఎక్కువగా ఇరాన్, ఇరాక్‌లకు ఎగుమతవుతోంది. ఈసారి ఆయా దేశాల్లో జరుగుతున్న యుద్ధాల కారణంగా వాటి ప్రభావం ఇప్పుడు అరటి రైతులపై తీవ్రంగా పడిందని చెప్పవచ్చు. మరోవైపు మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో గెలల నాణ్యత బాగుండటంతో వ్యాపారులంతా ఆయా రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఫలితంగా జిల్లాలోని పంటంతా తోటల్లోనే ఉండిపోయింది.ఓ వైపు ధరలు లేకపోవడం, మరోవైపు కొనేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతో అరటి పంట సాగుచేసే రైతులు ప్రస్తుతం దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నారు. నెల రోజుల క్రితం వరకు టన్ను అరటి రూ.23,000 లకు పైగా పలికిన విషయం తెలిసిందే. కానీ ఇప్పుడు మాత్రం టన్ను రూ.6,000కి పడిపోవడం ఆశ్చర్యం కలిగించే అంశం. దీని ప్రకారం అరటి రైతు ఎంత మొత్తంలో నష్టపోయాడో ఈ గణాంకాలు ఆధారంగానే అర్థం చేసుకోవచ్చు.

# రాజమహాల్‌లో భారీ చోరీ

- కోట్ల విలువైన బంగారు ఆభరణాలు మాయం

**టీ మీడియా ,మార్చి 16 , తిరువనంతపురం :**

కేరళ తిరువనంతపురంలోని ప్రముఖ కావడియార్ ప్యాలెస్?లో భారీ చోరీ జరిగింది. ట్రావెన్?కోర్ రాజకుంటుంబానికి చెందిన ఈ ప్యాలెస్?లో కోట్లు విలువైన బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయి. ఈ మేరకు పేరూర్?కడ్ పోలీసు స్టేషన్?లో ఫిర్యాదు నమోదైంది.


**బీరువాలో ఉంచిన నగలు గల్లంతు**

పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజ కుటుంబానికి చెందిన అశ్వతి తిరునాల్ గౌరీ లక్ష్మీ భాయి పేరూర్?కడ్ పోలీసు స్టేషన్?లో మార్చి 14న ఈ ఫిర్యాదు చేశారు. తన బెడ్?రూంలోని బీరువాలో ఉంచిన విలువైన నగలు మాయం అయ్యాయని తెలిపారు. అందులో విలువైన రత్నాలు పొదిగిన బంగారు నగలు ఉన్నాయి. అలాగే శ్రీ పద్మనాభ స్వామి చిత్రంతో చెక్కిన లాకెట్, విదేశాల నుంచి తీసుకొచ్చిన నగలు కూడా ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ చోరీ 2025 అక్టోబర్ నుంచి నవంబర్ మధ్యలో జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తి ప్యాలెస్?లోకి చొరబడి బీరువాను పగలగొట్టి నగలను దొంగిలించినట్లుగా సమాచారం.

**సుమారు 30 సవర్ల బంగారం మాయం**

పోలీసుల సమాచారం ప్రకారం, దొంగిలించిన వాటిలో ప్రధానంగా ఇవి ఉన్నాయి. నారింజ పగడాలు, బంగారు పూసలతో ఉన్న గోల్డ్ చైన్ (సుమారు నాలుగు గ్రాములు), మూడు సవర్ల బరువు ఉన్న




Before the Hon'ble: Judicial First Class Magistrate Court-IV (Mobile), Thiruvananthapuram

CCTNS-R-IIF-1

FIRST INFORMATION REPORT

(പ്രഥമ വിവര റിപ്പോർട്ട്)

(Under Section 173 BNSS)

1. District : THIRUVANANTHAPURAM CITY PS : PEROORKADA
FIR No. : 0364 Year : 2026
Date and Time of FIR : 14/03/2026 12:01

| Sl No. | Acts | Sections |
|---|---|---|
| 1 | THE BHARATIYA NYAYA SANHITA (BNS), 2023 | 305 |

3. (a) Occurrence of Offence
Day : Intervening Day Time Period :
Date From : 01/10/2025 Date To : 01/11/2025
Time From : 00:00 hrs Time To : 00:00 hrs
(b) Information Received at P.S
Day : 14/03/2026 Time : 09:40 hrs
(c) General Diary Reference
Entry No : 010 Time : 12:01 hrs
4. Type of Information : Oral
Source of Complaint : Citizen/General Public
5. Place of Occurrence
i. Direction and distance from P.S : SOUTH-WEST, 2.5 KM
ii. Location / Address : KOWDIAR PALACE
6. (1) Complainant / Informant
(a). Name : ASWTHY THIRUNAL GOURI LAKSHMI BHAI THAMPURATTI
(b). Father's / Mother's / Husband's Name : KARTHIKA THIRUNAL LEKSHMI BHAI THAMPURATTI

1/5

ఒక జత బంగారు పాదరక్షలు ఉన్నాయి. వాటితో పాటు రెండు సవర్ల నల్ల, బంగారు ముత్యాల అమర్చబడిన మరో జత పాదరక్షలు కూడా కనిపించుకుండా పోయాయి. సుమారు నాలుగు సవర్ల బరువున్న ఆకు గుర్తులు కలిగిన రెండు వెడల్పాటి బంగారు గాజులు ఉన్నాయి. మూడు సవర్ల బరువున్న గాజులు, విలువైన ఎర్రటి రాళ్లతో పొదిగిన పెద్ద చెవి పోగులు, రెండు పచ్చని ఎనామెల్ ఆకులు, మధ్యలో తెల్లటి ఎనామెల్ శంఖం డిజైన్?తో ఉన్న బంగారు లాకెట్ ఉన్నాయి. ఇవి దాదాపు దాదాపు 2.5 సవర్ల బరువు ఉంటాయి. సుమారు ఐదు సవర్లు ఉన్న బంగారం హారం ఉంది.

**రూ.2 కోట్ల ఆభరణాలు**

ఆకుపచ్చ రాళ్లతో ఉన్న నాగపడ నెక్లెస్, దాని లాకెట్టు, చెవిపోగులు ఉన్నాయి. వాటి విలువ సుమారు రూ.8 లక్షలు ఉంటుంది. రెండు సవర్ల బరువున్న ఆకు డిజైన్ ఉన్న చెవిపోగులు, హారం, అలాగే ఆరు సవర్ల బరువు ఉన్న రూబీ, వజ్రాలతో పొదిగిన వెడల్పు గాజులు, దాదాపు సావరం బరువున్న పద్మనాభ స్వామి చిత్రం చెక్కబడిన లాకెట్టుతో కూడిన గోల్డ్ చైన్ ఉంది. ఒక్కోటి సవరం బరువున్న ఐదు గుర్రం బంగారు నాణేలు కూడా పోయాయి. వీటి అన్నింటిని విలువ సుమారు రూ.2 కోట్లు ఉంటుందని అంచనా.

**నాలుగు నెలలుగా గోప్యంగా విచారణ**

ఈ ఘటనపై ఇప్పటికే సుమారు నాలుగు నెలలుగా పోలీసులు గోప్యంగా దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దర్యాప్తులో స్పష్టత రాకపోవడంతో తాజాగా అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కావడియార్ ప్యాలెస్? చోరీపై ఫిర్యాదు వచ్చినట్లు నగర పోలీస్ కమిషనర్ సంజయ్ కుమార్ గురుదిన్ తెలిపారు. మార్చి 13న పోలీసులు ప్యాలెస్?ను సందర్శించి, ఫిర్యాదుదారురాలు గౌరీ లక్ష్మీ భాయ్? వాంగ్మూలం నమోదు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్యాలెస్ సిబ్బంది, భద్రతా ఏర్పాట్లపై ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు. సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు. అయితే ఈ కేసును విచారించేందుకు అసిస్టెంట్ కమిషనర్? నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న పేరూర్?కడ్ పోలీసులు ప్రాథమిక సమాచారం సేకరించిన తర్వాత కేసును ఈ బృందానికి అప్పగిస్తారు.



## చేపలు పట్టేందుకు వెళ్లిన ఫ్రెండ్స్

- కాసేపటికే..?

**టీ మీడియా మార్చి 16, ఇబ్రహీంబాగ్ :**

రంగారెడ్డి జిల్లా గండిపేట జలాశయం దిగువన మూసీలో ప్రమాదం చోటుచేసుకుంది. చేపలు పట్టేందుకు వెళ్లిన ముగ్గురు యువకులు ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతయ్యారు. బయటకు రాలేకపోయిన వారు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. తర్వాతి రోజు మృతదేహాలను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ఇబ్రహీంబాగ్‌కి చెందిన కార్తీక్, గోవర్ధన్, వెంకటేష్ అనే ముగ్గురు యువకులు ఆదివారం సెలవు దినం కావడంతో స్థానికంగా ఉన్న గండిపేట జలాశయంలో సరదాగా చేపలు పట్టేందుకు వెళ్లారు. అయితే చేపలు పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయారు. ముగ్గురు యువకులకు ఈత రాకపోవడంతో నీటి నుంచి బయటకు రాలేకపోయారు. చుట్టు పక్కల కాపాడడానికి కూడా ఎవరూ లేకపోవడంతో వారు నీటిలో మునిగి గల్లంతయ్యారు.అయితే రాత్రైన పిల్లలు ఇంటికి రాకపోవడంతో కంగారు పడిపోయిన కుటుంబ సభ్యులు వారి కోసం వెతకడం మొదలు పెట్టారు ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.దీంతో రంగంలోకి దిగన పోలీసులు చిన్నారులు చేరువులో చేపలు పట్టేందుకు వెళ్లినట్టు తెలుసుకున్నారు. మార్నింగ్ రెస్క్యూ బృందాలతో కలిసి గాలింపు చేపట్టగా ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యం అయ్యాయి. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## స్వయం పరిపాలన దినోత్సవం

**టీ మీడియా ,మార్చి 16 ,పెబ్బేరు :**

పెబ్బేరు మండలంలోని బున్యాది పురం పి ఎం శ్రీ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ గా ప్రణీత ప్రధానోపాధ్యాయులుగా అభిలాష్, ఉపాధ్యాయులుగా కీర్తి ,సిద్దు ,శ్రావణి, జస్మిత, వర్షిని ,చరణ్ ,ఋషి కుమార్ ,చరణ్ ,ఋషి కుమార్ వెంకటరమణ శివాన ఇందు సిద్ధాంత్ శశాంక్ మరికొంతమంది పాఠశాల నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు దయానంద్ దుర్గాప్రసాద్ కీర్తి అనురాధ రజిత మొదలైన పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగశేషు తెలియజేశారు.

## ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టులు

**టీ మీడియా మార్చి 16, టేక్మాల్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా మండలం లొ తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరసన తెలపడానికి సిద్ధమైన ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సోమవారం ఉదయం టేక్మాల్ మండల పరిధిలోని పలువురు ఆశా కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టులకు కారణంరాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన 'చలో అసెంబ్లీ' లేదా నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. తెల్లవారుజాము నుండే కార్యకర్తల ఇళ్లకు చేరుకున్న పోలీసులు, వారిని బయటకు రాకుండా నిలువరించి స్టేషన్‌కు తరలించడంతో మండలంలో కాసేపు ఉద్రిక్తత నెలకొంది.ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ గోడును ప్రభుత్వానికి వినిపించుకునే హక్కు కూడా లేదా అని ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు మండిపడ్డారు. అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జీవన్‌రెడ్డి కార్యాలయంలో కాంగ్రెస్ ఫ్లెక్సీలు తొలగింపు

**టీ మీడియా, మార్చి 16, జగిత్యాల :**



జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఫ్లెక్సీలు తొలగింపు చర్చనీయాంశంగా మారింది. కార్యాలయంలో కాంగ్రెస్ ఫ్లెక్సీలను జీవన్‌రెడ్డి అనుచరులు ఇవాళ తొలగించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో జీవన్‌రెడ్డికి విభేదాలు ఇటీవల ఎక్కువయ్యాయి.పార్టీ ఫ్లెక్సీలను తొలగించడంతో చర్చనీయాంశం : ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోందని జీవన్‌రెడ్డి కొద్దికాలంగా అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్‌లో తనకు ప్రాధాన్యం దక్కట్లేదని ఆయన పలుమార్లు బహిరంగంగానే విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా తన పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించడంతో చర్చనీయాంశంగా మారింది. ఆయన పార్టీని వీడుతున్నారని వార్తలు వచ్చినా జీవన్ రెడ్డి ఎక్కడా స్పందించడం లేదు.

**జీవన్‌రెడ్డి ఆలోచన ఏముందో నాకు తెలియదు**

మాజీమంత్రి జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ నుంచి వెళ్లిపోవాలనట్లేదని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. జీవన్‌రెడ్డితో కలిసి పని చేయాలనుకుంటున్నానని, జీవన్‌రెడ్డి ఆలోచన ఏముందో నాకు తెలియదని పేర్కొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప టీమ్

**టీ.మీడియా,మార్చి16,చింతూరు:**

చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని కాయకల్ప టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అమలు చేస్తున్న శానిటేషన్ విధానం, రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, వార్డుల నిర్వహణ, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.అలాగే నవజాత శిశు కేంద్రం (యస్ యన్ సి యు ), డయాలసిస్ సెంటర్‌ను సందర్శించి అక్కడ అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, పరికరాల వినియోగం, సిబ్బంది సేవలను పరిశీలించారు.ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు, సిబ్బంది చేస్తున్న కృషిని కాయకల్ప టీమ్ సభ్యులు అభినందించారు. ఆసుపత్రి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి సింగంపల్లి అరుణకుమారి, స్టేట్ పిపిఎం కోఆర్డినేటర్ (టి బి), శ్రీమతి సబితా సుధా లలితా, డిస్ట్రిక్ట్ క్వాలిటీ అస్యూరెన్స్ కన్సల్టెంట్, డాక్టర్ కోటిరెడ్డి సూపరింటెండెంట్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల మరుగుదొడ్ల అవస్థలు

## ఒంటికి, రెంటికి తప్పని తిప్పలు

- సమస్యల పరిష్కరించడంలో అధికారులు విఫలం

**టీ మీడియా, మార్చి 16, వనపర్తి బ్యూరో :**




పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపు తున్నాయి. పదేపదే ప్రచారం చేస్తున్నారు. గ్రామీణ, పట్టణ పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అధికారులు నిత్యం ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగానే వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఓవైపు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా జిల్లా వ్యాప్తంగా బహిరంగ మూత్రశాలలు, మరుగుదొడ్లు అంతగా లేవు. దీంతో ప్రజలు పడుతున్న పాట్లు ఇంతా అంతా కాదు. వనపర్తిలో ప్రభుత్వం నియోజకవర్గాల్లోని జనాభాను, ఇతర అంశాలను ఆధారం చేసుకొని వనపర్తిని జిల్లాగా మార్చింది. దీంతో ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు విస్తరిస్తాయని ప్రజలు ఆశించారు. కానీ, ఆశలు అడియాశలు అవుతున్నాయి. జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు మున్సిపల్ అధికారులు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు. వనపర్తి మున్సిపాలిటీలో వనపర్తి జిల్లా కేంద్రం వివిధ రంగాల్లో దినదిన అభివృద్ధి చెందుతుంది. కి.మీ. కొద్ది నూతన కాలనీలు నిర్మాణం జరుగుతున్నాయి. అయినా కూడా మౌలిక సదుపాయాల కల్పన కలగానే మిగిలింది.

**పలు ప్రభుత్వ కార్యాలయాల్లో**

నిత్యం వివిధ పనులపై పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారు. అక్కడక్కడ సంతరోజుల్లో వేలాది మంది రాకపోకలతో కళకళ లాడుతుంటాయి. పలు విద్యా సంస్థలు, విద్యార్థుల రాకపోకలు ప్రతీరోజు జరుగుతున్నాయి. కనీసం ఒక్కచోట కూడా బహిరంగ మరుగుదొడ్డి లేకపోవడం శోచనీయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసేది లేక ఇళ్ల మధ్య, విద్యుత్ నియంత్రికల వద్ద, ముళ్ల పొదలు, పాడుబడ్డ పరిసరాల్లో చాటుగా మూత్రవిసర్జన చేస్తున్నారు. ఈ కారణంగా చుట్టూ పక్కల ఉండే ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ కారణంగా పరిసర ప్రాంతాలు కలుషితం కావడంతో పాటు దుర్వాసనతో స్థానికులు అవస్థలు పడుతున్నా మున్సిపాలిటీ పారిశుధ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం లేదు. అధికారులు చెబుతున్న మాటలు, చేతలకు ఎలాంటి ప్రాంతాన లేకుండా పోతుందని ప్రజలు వాపోతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రజలు రద్దీగా ఉండేచోట మున్సిపాలిటీ శౌచాలయాలు (మరుగుదొడ్లు) ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. పెరుగుతున్న పట్టణీకరణతో మరుగు దొడ్లు ఏర్పాటు అత్యవసరమైంది. గతంలో పాత బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, కొత్త బస్టాండ్, గాంధీచౌక్ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. గాంధీచౌక్లో గతంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉండేవి. రహదారుల విస్తరణ పనుల్లో తొలగించారు. గాంధీచౌక్ తో పాటు మిగిలిన ప్రాంతాల్లో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇక్కడ సుమారు 6-7 మూత్రశాలలు, మరుగుదొడ్లు అవసరం ఉండగా కేవలం నాలుగు మాత్రమే నిర్మించారు. పట్టణంలో లక్షకు పైగా జనాభా ఉంది. మరో 20-30 వేల మంది వివిధ ప్రాంతాల నుంచి నిత్యం జిల్లా కేంద్రానికి వచ్చి పోతుంటారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో అత్యధిక సమూహం, కిలోమీటరు దూరం ఉన్న ప్రాంతాల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏ ర్పాటు చేయాలని నిబంధనలు చెబుతున్నాయి. అధికారు లు తగిన చొరవ చూపడం లేదన్న విమర్శలున్నాయి. పట్టణంలోని జమ్మిచెట్టు, గాంధీచౌక్, పానగల్ రోడ్డు, బసవన్న గడ్డ, ఆర్డీవో కార్యాలయం, మర్రికుంట దగ్గర ఏర్పాటు చేయాలి ప్రజలు కోరుతున్నారు. గాంధీచౌక్ ప్రాంతంలో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఒంటికి, రెంటికి సుమారు కిలోమీటరు దూరం వెళ్లాల్సి వస్తోంది. అవసరమైన చోట వీటిని ఏర్పాటు చేయాలి. వివిధ ప్రాంతాల్లోని ప్రజలు ఆదివారం సంత రోజు అత్యధికంగా ప్రజలు గాంధీ చౌక్ ప్రాంతానికి వస్తుంటారు. ఇక్కడ ఎలాంటి మరుగు దొడ్లు ఏర్పాటు చేయలేదు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారు. వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి మరుగుదొడ్ల నిర్మించి ప్రజలకు, వ్యాపారులకు అసౌకర్యం లేకుండా చూడాలని కోరుతున్నారు.

## డిప్యూటేషన్ బదిలీలపై మరింత చర్చ

**టీ మీడియా,మార్చి16,సింగరేణి(కారేపల్లి),ఖమ్మం:**




గ్రామపంచాయతీ కార్యదర్శుల డిప్యూటేషన్ బదిలీల వ్యవహారం ఖమ్మం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల వెలువడిన వార్తలపై ఇప్పటివరకు సంబంధిత అధికారుల నుంచి స్పష్టమైన స్పందన రాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఖమ్మం జిల్లా మొత్తం మీద 571 గ్రామపంచాయతీలు ఉండగా.. గతంలో చేసిన బదిలీలపై డిప్టేషన్ పేరుతో వారిలో దాదాపు 200 మంది కి పైగా తమ సొంత మండలాలకు , గతంలో పనిచేసిన గ్రామపంచాయతీలకు వెళ్లినట్లు సమాచారం. ఈ బదిలీలు నిబంధనల ప్రకారమే జరిగాయా అనే అంశంపై చర్చ జరుగుతోంది.ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి డిప్యూటేషన్ బదిలీలపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. లేకుంటే ఈ వ్యవహారం మరింత వివాదాస్పదంగా మారే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



## పలు గ్రామాల రోడ్లకు ఎంపీ నిధులు

**టీ మీడియా ,మార్చు 16, ఆత్మకూరు:**

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల అభివృద్ధి ధ్యేయంగా ఎంపీ డీకే అరుణమ్మ ఎంపీ నిధుల నుంచి ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామాలకు 25 లక్షల సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగింది. పిన్నంచర్ల మేడపల్లి, కత్తెపల్లి, రేజింతల. గ్రామాలకు సిసి రోడ్లు మంజూరు కావడంతో వాటి శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి విచ్చేసి గ్రామాలలో పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ మండల సూరేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ , ఆనంద్ , జిందె శ్రీనివాసులు , జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు ముదిరాజ్ , బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోజ్ గౌడ్ , మాజీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఉప సర్పంచ్ ఎల్లన్న గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

**టీ మీడియా, మార్చి 16, ఆత్మకూరు :**



అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని 6 గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేసి పథకాలు అన్ని ప్రజలకు అందుబాటులోకి రావాలని బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రతి మండల కేంద్రంలో ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చిన బిజెపి రూరల్ మండల అధ్యక్షులు కిష్టం పల్లి సర్పంచ్ మల్లారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కురువ హరీష్ మండల ప్రధాన కార్యదర్శి ధర్మాపురం శీను, మండల నాయకులు దామోదర్ రెడ్డి, గ్రామ మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**టీ మీడియా ,మార్చి 16,భద్రాద్రి కొత్తగూడెం :**



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులందరితో నేర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్లో ఉన్న కేసులు వివరాలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.క్రికెట్ బెట్టింగులు,ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా సమగ్ర విచారణ చేపట్టి నేరస్తులకు శిక్షపడేలా పనిచేయాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ కృషి చేయాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలు నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,డయల్ 100 నకు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలబడాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులు,సిబ్బందిపై క్రమశిక్షణాచర్యలు తప్పవని హెచ్చరించారు.భద్రాచలంలో జరగబోయే శ్రీరామనవమికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.రాబోయే వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని దొంగతనాల నివారణకై ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలియజేశారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి అలసత్వం వహించారాదని అన్నారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వ్యక్తులపై నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసీఆర్బీ సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్,ఏవో మంజ్యా నాయక్,సిఐలు,ఎస్సైలు,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఆర్, ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం


**టీ మీడియా ,మార్చి 16, ఖమ్మం**




ఖమ్మం పాలేరు డివిజన్లో గల గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల నందు సిపిఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ ప్రోగ్రాను ఖమ్మం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విలిగేటి చంద్రమోహన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు శ్రీరక్ష హాస్పిటల్ డాక్టర్ మానస గారు సిపిఆర్ ట్రైనింగ్ మరియు అసిస్టెంట్ గురించి విద్యార్థినులందరికీ అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం అందరూ, రెడ్ క్రాస్ సెక్రెటరీ సూర్యప్రకాశరావు, ట్రెజరర్ గోవర్ధన్ రావు, జిఆర్‌సి వైఆర్‌సి కోఆర్డినేటర్ నాగేశ్వరావు పాల్గొని విజయవంతం చేశారు.

## దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ



**టీ మీడియా ,మార్చి 16 ,ఖమ్మం:**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ప్రజల అర్జీలను స్వీకరించారు.తల్లాడ మండలం మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కే. కిరణ్ కుమార్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పక్కనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ బీసీ హాస్టల్ భవనంలోకి మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ వేదిక నుంచి ఖమ్మం మూడవ టౌన్ ప్రాంతం గాంధీ చౌక్ లో ఉన్న ఈద్గాను మరమ్మత్తులు, గోడ నిర్మాణం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డీఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మండలం కోష్టాల గ్రామానికి చెందిన వార్డు సభ్యులు వి. సాంబయ్య గ్రామ సర్పంచ్ తన ఇష్టానుసారంగా నర్సరీ మొక్కలను పెంచుతున్నారని గ్రామానికి నష్టం జరుగుతుందని నివారించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా ఎంపిడిఓ/డి.ఎల్.పి.ఓ. కు రాస్తూ విచారించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## జెవివి మాజీ ప్రధాన కార్యదర్శి

- మోరంపూడి సత్యనారాయణ మృతి



**టీ మీడియా ,మార్చి 16 ఖమ్మం:**
ఉమ్మడి ఖమ్మం జిల్లా జన విజ్ఞాన వేదిక మాజీ ప్రధాన కార్యదర్శి మోరంపూడి సత్యనారాయణ సోమవారం మృతి చెందారు.. ఆయన మృతికి జెవివి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపింది. సత్యనారాయణ జన విజ్ఞాన వేదిక పర్యావరణం, వ్యవసాయ వ్యవసాయం సబ్ కమిటీ కన్వీనర్ గా నూతన వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేయడంతో పాటు తన సొంత వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాలు నూతన పద్ధతులను అమలు చేసేవారు. అలాగే బిటి పత్తి విత్తనాలను వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వేణుగోపాలరావు సహకారంతో తయారు చేయించి కేజీ కేవలం 100 రూపాయలకే మన జిల్లా రైతులకు అందజేశారు. 1990 నుండి నిర్వహించబడిన అక్షరాస్యత ఉద్యమంలో జోనల్ కోఆర్డినేటర్ గాను, రిసోర్స్ పర్సన్ గాను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి వేలాది మందిని అక్షరాసులుగా చేయడంలో తన వంతు పాత్రను పోషించారు. తల్లాడ ,కల్లూరు ప్రాంతాల్లో ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ ప్రారంభకులలో ఆయన ఒకరు. గణిత ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయుడిగా, ఎంఈఓ గా తన బాధ్యతలను అత్యంత క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక మార్పుకు రాజకీయ రంగంలో కూడా తన వంతు కృషి చేశారు. వారి లేని లోటు జన విజ్ఞాన వేదిక్కు భర్తీ చేయలేనిదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మోహన్ , కే రామారావు పేర్కొన్నారు ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేసారు. వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.లి బాధ్యతగా విధులు నిర్వర్తించాలి.


## మట్టి కుండలు వితరణ చేసిన కౌన్సిలర్



**టీ మీడియా, మార్చి 16 ,పెబ్బేరు;**
సోమవారం పెబ్బేరు పట్టణంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి కాలంలో విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు మట్టి కుండలు ఇప్పించిన 12వ వార్డు కౌన్సిలర్ వి సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఎంఈఓ జయరాములు ప్రధానోపాధ్యాయులు నరసింహ గౌడ్ చిన్న వెంకట్ ఇంద్రారావు నరసింహ కురుమయ్య పిఈటి రవి కృష్ణయ్య మన్నెమ్మ జయ సాయి గీత సుదర్శన్ షర్మిష్ఠ నాగమణి మౌనిక అరుణకుమారి జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు టీచర్స్ పాల్గొన్నారు పెబ్బేరు గర్ల్స్ హైస్కూల్లో వేసవికాలంలో విద్యార్థినీలకు దాహార్తి తీర్చేందుకు మట్టికుండలను ఇప్పించిన 12వ వార్డ్ కౌన్సిలర్ వి సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా గర్ల్స్ హై స్కూల్ ఇన్చార్జ్ సుమిత్ర రాధారాణి వరలక్ష్మి భారతి కమలమ్మ భాగ్యచంద్రిక శాంతాబాయి రాధా తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) నాయకురాలు మాడె సుభద్ర మృతి

- నివాళ్లు అర్పించిన నాయకులు



**టీ మీడియా,మార్చి16,సింగరేణి(కారేపల్లి):**
సింగరేణి మండలం రేలకాయలపల్లికి చెందిన సీపీఐ(ఎం) నేత పిప్పళ్ళ కృష్ణ సతీమణి నాయకురాలు మాడె సుభద్ర(53) సోమవారం మృతి చెందారు. కొంత కాలంగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న సుభ్రద చికిత్స పొందుతూ మృతి చెందింది. మృత దేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు సందర్శించి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేలకాయలపల్లి ప్రాంతంలో గిరిజనుల సమస్యలు, పోడు సమస్య, వ్యవసాయ కూలీ సమస్యలపై చేసిన పోరాటాలలో భర్త కృష్ణ వెన్నంటే ఉండి తనకి ప్రోత్సహాన్ని అందించారన్నారు. ఎంపీటీసీ ఎన్నికలలో సైతం సీపీఐ(ఎం) తరపున నిలబడి సీపీఐ(ఎం) భావాజలాన్ని వివరించారన్నారు.సుభద్ర మరణం కుటుంబానికే కాక పార్టీకి తీరని లోటన్నారు. మృత దేహాన్ని సందర్శించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, మద్దెల నాగయ్య, జైత్రం తండా సర్పంచ్ మూడు జయంతి, మాజీ ఎంపీటీసీ బానోతు మటుకు,వార్డు మెంబర్ హతీరాం తదితరులు ఉన్నారు.



## వాటర్ స్పోర్ట్స్ పాఠశాల ప్రవేశాలకు ఎంపికలు

**టీ మీడియా,మార్చి16,సింగరేణి(కారేపల్లి) :**
వాటర్ స్పోర్ట్స్ స్కూల్లో 2026--27 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాల కొరకు ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల లో సోమవారం విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహించారు.గిరిజన సంక్షేమ శాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారి రాంబాబు పర్యవేక్షణలో ప్రవేశాలకు హాజరైన విద్యారులకు 9 క్రీడాంశాల్లో బ్యాటరీ టెస్టులు నిర్వహించారు. ఈ అర్హత పరీక్షలకు 85 మంది బాలబాలికలు హాజరైనారు. వీరిలో 53 మంది బాలురు, 32 మంది బాలికలు హాజరైనట్లు ఎసీఎంవో రాములు, ఐటీడీఏ స్పోర్ట్స్ అధికారి బీ.గోపాలరావు లు తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తి, శారీరక సామర్థ్యం కలిగిన విద్యార్థులను గుర్తించి, వారికి తగిన శిక్షణ అందించడమే ఈ ఎంపిక ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి. ధర్మ, ఎస్సీఆర్పీ బాల, ఏఎస్వో శంకర్ రావు, డిప్యూటీ వార్డెన్ గోపి, ఫిజికల్ డైరెక్టర్లు , పీఈటీలు సమన్వయంతో బ్యాటరీ టెస్ట్ విజయవంతంగా నిర్వహించారు.

# నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**టీ మీడియా,మార్చి16,కొణిజర్ల:**
ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు (దివ్యాంగులైన) అన్ని రకాలుగా శిక్షణ, సహకారం అందించి సాధారణ పిల్లలకు సమానంగా తీర్చిదిద్దడమే భవిత కేంద్రం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. కొణిజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా మెరుగైన మౌళిక సదుపాయాలతో రూపొందించిన పురోగతి పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. వాల్, పెయింటింగ్, బలహీనమైన పిల్లలకు ఫిజియోథెరపీ, వినికిడి, స్పీచ్ థెరపీ మిషనరీ, కృత్రిమ పరికరాలతో అక్కడ విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ, వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు మెరుగుపరచాలని, వివిధ బోధన ఉపకరణాలతో నాణ్యమైన విద్యను అందించి వారి మానసిక అభివృద్ధికి కృషి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం కొణిజర్ల మండలం చిన్న మునగాల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు, మూడవ తరగతి గదులలో విద్యార్థులు ఇంగ్లీషు అక్షరాలు, పదాల ఉచ్చారణను కలెక్టర్ చదివించారు. అదే ప్రాగణంలో ఉన్న ఆంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణి మహిళలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం, కోడిగుడ్లు అందించాలని సిబ్బందికి సూచించి, రికార్డు పుస్తకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా విధానం ద్వారా దివ్యాంగులైన పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. చిన్న వయసులోనే ఈ కేంద్రాల్లో చేర్పించడం ద్వారా తల్లిదండ్రుల అవసరం లేకుండా వారి పనులు వారే చేసుకునే స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ వివరించారు.జిల్లాలో ప్రభుత్వ అంధుల, బధిరుల పాఠశాల, భవిత కేంద్రాల్లోని దివ్యాంగులైన పిల్లల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నామని, కావాలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆధునిక యంత్రాలు, వసతులతో వివిధ వైకల్యం కలిగిన శారీరకంగా బలహీనమైన వారికి ఫిజియోథెరపీ, మాటలు రాని వారికి స్పీచ్ థెరపి ఇప్పించడం, వినికిడి సక్రమంగా లేని పిల్లలకు వినికిడి పరికరాలు, ప్రత్యేకమైన బోధన ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.భవిత సెంటర్ లలో ప్రతిపాదించిన అభివృద్ధి పురోగతి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, దివ్యాంగ విద్యార్థులకు అనుకూలంగా భవిత సెంటర్లను తీర్చిదిద్దాలని తెలిపారు. అధికారులు అంగన్వాడీ, భవిత సెంటర్ ప్రభుత్వ అభివృద్ధి పనులు, భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్, శౌచాలయాల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.అదే విధంగా నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా గుత్తేదారులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శిథిలావస్థ లో ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి వాటి స్థానంలో నూతనంగా మంజూరైన భవనాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఏ విషయంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, పాఠశాల ఆదనపు తరగతి గదులు నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని ఇదివరకే అనుమతులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ ప్రవీణ్ కుమార్, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, కొణిజర్ల మండల విద్యాధికారి అబ్రహం, హెడ్ మాస్టర్ నాగమల్లేశ్వర రావు, ఏఈ సురేష్, సర్పంచ్ పూనాటి బాబురావు, ఉపాధ్యాయులు, అధికారులు, పాల్గొన్నారు.



# డీలర్లు, డెలివరీ బాయ్‌ల 'కమర్షియల్' దందా

(మొదటిపేజీ తరువాయి..)

విపరీతంగా పెరుగుతుంటాయి, తగ్గుతుంటాయి. ఇక్కడ డొమెస్టిక్? మాదిరిగా బుకింగ్?, డెలివరీల్లో కఠిన నిబంధనలు ఉండవు.ఒక హాస్టల్? నిర్వాహకుడు నెలకు 120-130 సిలిండర్లు కావాలని డీలర్?కు అప్లై చేసుకుంటే ఆ మేరకు సరఫరా చేస్తారు. ఆయిల్? కంపెనీలు సైతం వ్యాపార పోటీకి, ఎక్కువ విక్రయాలకు ప్రాధాన్యమిస్తాయి. డొమెస్టిక్?లో వినియోగదారు తన మొబైల్? నుంచి బుక్? చేయడం, డెలివరీకి ముందు ఓటీపీ చెప్పడం వంటి నిబంధనలున్నాయి. కమర్షియల్?లో ఇలాంటి పరిస్థితి లేదు. ఈ కారణంగానే బ్లాక్? మార్కెటింగ్? పెరిగేందుకు ఎక్కువ అవకాశాలున్నట్లు అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్?లో 19 కిలోల కమర్షియల్? సిలిండర్? అధికారిక రేటు రూ.2,106.50 ఉండగా, ప్రస్తుతం రూ.5000 పైనే అమ్ముతున్నారు.

### డొమెస్టిక్? సిలిండర్ల మళ్లింపు


రెస్టారెంట్లు, మెస్? కాంట్రాక్టర్లు వంటి పెద్ద వినియోగదారులకు సిలిండర్లు ముందుగానే సరఫరా చేసి, ఆ తర్వాత డబ్బులు తీసుకునే విధానాన్ని పలువురు డీలర్లు అమలు చేస్తున్నారు. ఇలాంటి పెద్ద వినియోగదారుల నుంచి గ్యాస్? ఏజెన్సీలకు రూ.150 కోట్ల వరకు రావాల్సి ఉందని ఓ డీలర్? పేర్కొన్నారు. ఆ డబ్బులు వసూలు చేసుకునే క్రమంలో వారు ఒత్తిడి చేయడంతో కొన్ని సిలిండర్లు ఇవ్వాల్సి వస్తోందని చెప్పారు.మరోవైపు ఏజెన్సీ నిర్వహణ ఖర్చులు అలాగే ఉన్నా కూడా వాణిజ్య సిలిండర్ల విక్రయాలు తగ్గడం వల్ల వచ్చే ఆదాయం తగ్గుతోందని, ఈ నేపథ్యంలో కొందరు డీలర్లు బ్లాక్?లో సిలిండర్లను అమ్ముతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తమకు తెలియకుండా డెలివరీ బాయ్?లు పక్కదారి పట్టిస్తున్నారని ఓ డీలర్? వాపోయారు. దీంతో దళారులు రంగంలోకి దిగి గృహ వినియోగదారుల నుంచి కొని వాణిజ్య అవసరాలకు మళ్లిస్తున్నారు.

### పంజాగుట్టలో 20 హోటళ్ల మూసివేత

నగరంలో పెద్ద పెద్ద హోటళ్లు ఏదోలా నెట్టుకొస్తుండగా మధ్యరకం, చిన్న హోటళ్ల నిర్వాహకులకు గ్యాస్? వల్ల ఇబ్బందిగా మారుతోంది. కొందరు బ్లాక్?లో గ్యాస్? కొని అల్పాహార పదార్థాల రేట్లు పెంచుతున్నారు. దీంతో ఈ ఇబ్బందులు భరించలేని కొందరు మాత్రం తమ వ్యాపారాన్ని కొన్ని రోజుల వరకు మూసేస్తున్నారు. పంజాగుట్ట ప్రాంతంలోనే దాదాపు 20 హోటళ్లను శనివారం నుంచి క్లోజ్? చేశారు.బహిరంగ ప్రదేశాల మరుగుదొడ్ల అవస్థలు.

మీడియా రంగంలో
"టి మీడియా"(తెలుగు డిజిటల్)
మహా విప్లవం

-పేపర్ ఓపెన్ చెసి డైరెక్ట్‌గ మీ వార్తలు డెస్క్‌గ్రూప్‌కి పంపుకొనేవిదంగా..
- అదే విదంగా ఎవరైనా ప్రెస్ నోట్లు పంపటం
- ఏవైనా సూచనలు /సలహాలు /పిర్యాదులు పంపే విదంగా
- ఈ పేపర్/వెబ్ సైట్‌లో మార్పులు
-ఇప్పటికే పేపర్ /వెబ్సైట్‌కి లింక్..టివి లోలాగా స్క్రోలింగ్స్..
- నెట్ వర్క్‌లోని అందరి వివరాలు..ఆన్లైన్‌లో..






## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఎస్సై ఉదయ్ కుమార్

**టి మీడియా,,మార్చి 16 వెల్గటూర్:**
నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని,ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వెల్గటూర్ సబ్ ఇన్స్పెక్టర్ పి.ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపిఎస్ ఆదేశాల మేరకు సోమవారం వెల్గటూర్ లోని మహాత్మా జ్యోతిబాపులే బీసీ గురుకుల పాఠశాలలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఉదయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. సాంకేతికత పెరుగుతున్న వేళ సైబర్ నేరగాళ్ల పట్లఅప్రమత్తంగా ఉండాలని,తెలియని లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఆపద సమయంలో డయల్-100 సేవలను వినియోగించుకోవాలని, మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం షీ టీమ్స్ నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని.కోరారు.పోలీసు కళాబృందం సభ్యులు వివిధ చట్టాలు సామాజిక అంశాలపై అర్థవంతమైన పాటలు పాడుతూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. వినోదంతో కూడిన విజ్ఞానాన్ని అందిస్తూ సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంతమైన చిత్తంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఎస్ఐ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మసమాజ్ పార్టీ నాయకుల బైండోవర్




**టీ మీడియా ,మార్చి 16 ,కొణిజర్ల:**
బోధన్ ప్రజలకు మద్దతుగా కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, ముందస్తు జాగ్రత్తగా ధర్మసమాజ్ పార్టీ నాయకులను కొణిజర్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో కలెక్టరేట్ ముట్టడి నిరసనలో పాల్గొనేందుకు ధర్మసమాజ్ పార్టీ శ్రేణులు కొణిజర్ల పోలీస్ స్టేషన్ సమీపంలో గుమికూడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు హెడ్ కానిస్టేబుల్ చి. వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు.ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ అడ్వకేట్ చి. విశారధన్ మహారాజ్ (52) నేతృత్వంలో కార్యకర్తలు నిరసన కోసం సిద్ధమవుతుండటాన్ని పోలీసులు గమనించారు. అక్కడ గుమికూడిన వారి వల్ల ప్రజా శాంతికి, భద్రతకు భంగం కలిగే అవకాశం ఉందని భావించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కొణిజర్ల ఎస్.ఐ సూరజ్ విశారధన్ మహారాజ్ మరియు ఇతర నాయకులపై బైండోవర్ కేసు నమోదు చేశారు. నిబంధనలను అతిక్రమించి అశాంతికి గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గృహప్రవేశ వేడుకలో విషాదం

- ఫొటో దిగుతూ మహిళ మృతి



**టీ మీడియా,మార్చి16, ఖమ్మం:**
జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఓ శుభకార్యానికి వెళ్లిన మహిళ గుండెపోటుతో మృతి చెందింది. ఖమ్మంలోని 3 టౌన్ ప్రాంతనికి చెందిన సుస్మిత అనే మహిళ బంధువుల గృహప్రవేశ వేడుకకు వెళ్లింది. ఫోటో దిగే సమయంలో గుండెపోటు రావటంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందిందని వైద్యులు ధ్రువీకరించారు. దీంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. చలాకీగా ఉన్న యువతి ఒక్కసారిగా మృతి చెందడం గృహ ప్రవేశానికి వచ్చిన బంధుమిత్రులను ఆశ్చర్యానికి గురిచేసింది. సందడిగా జరుగుతున్న ఫంక్షన్? ఒక్కసారిగా విషాదమయంగా మారింది.


# ఈనెల 20న రాష్ట్ర బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి..)

వరకు నిర్వహిస్తామని అన్నారని, అందులో ఐదు సెలవులు ఉన్నాయని, ఆరు, ఏడు పని దినాలు కూడా ఉండవని, సమావేశాలు పొడిగించాలని అడిగామని అన్నారు. 31 వరకు నిర్వహించాలని, అవసరమైతే ఆదివారాలు కూడా పెట్టాలని అడిగామని, సీఎంతో మాట్లాడి చెబుతామని అన్నారని చెప్పారు. బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడుతుంటే మంత్రులు పదేపదే అడ్డుపడుతున్నారని చెప్పామని, సీఎం, సంబంధిత మంత్రి, శాసనసభా వ్యవహారాల మంత్రి తప్ప ఇతరులు జోక్యం చేసుకోకుండా చూడాలని కోరామని, చేస్తానని స్పీకర్ చెప్పారని, పాయింట్ ఆఫ్ ఆర్డర్, నిరసనకు కూడా అవకాశం ఇవ్వాలని అడిగామని, ఇస్తామని స్పీకర్ చెప్పారని అన్నారు.ఆరు గ్యారెంటీలపై ప్రైవేట్ బిల్లు పెడతామని, అనుమతించాలని కోరామని, బీఆర్ఎస్?కు తక్కువ సమయం ఇస్తున్నారని, బీఏసీలో తీసుకున్న నిర్ణయాలు కాకుండా మినిట్స్?లో వేరే పెడుతున్నారని వాటిని కనీసం పట్టించుకోవడం లేదని గుర్తు చేశామని అన్నారు. బీఏసీ నిర్ణయాలు అమలు చేయకపోతే తర్వాత సమావేశాన్ని బాయ్ కాట్ చేస్తామని చెప్పామని అన్నారు. సభా హక్కుల కమిటీ ఏర్పాటు చేయాలని గట్టిగా అడిగామని, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక చేపట్టకపోతే సభా హక్కుల ఉల్లంఘన కమిటీ బాధ్యతలు స్పీకర్ చేపట్టాలని కోరామని, స్వల్పకాలిక చర్చ కోసం బీఆర్ఎస్ తరపున 19 అంశాలను ఇచ్చామని, కనీసం సగమైనా చర్చకు తీసుకోవాలని కోరామని, బిల్లులు ముందు ప్రవేశపెడితే చదువుకునేందుకు అవకాశం ఉంటుందని, కనీసం రెండు రోజులైనా సమయం ఇవ్వాలని కోరామని పేర్కొన్నారు. తొమ్మిది గంటలకే సమావేశాలు పెట్టాలని కోరామని, నియోజకవర్గ అభివృద్ధి నిధులు కూడా ఇవ్వాలని కోరామని వెల్లడించారు.

# అసెంబ్లీలో బీఆర్ఎస్ నిరసన..

## గవర్నర్‌తో అబద్ధాలు చెప్పిస్తున్నారంటూ నినాదాలు



**టీ మీడియా మార్చి 16, హైదరాబాద్:**
తెలంగాణ బడ్జెట్ సమావేశాలుప్రారంభమయ్యాయి. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ శివప్రతాప్ శుక్లాప్రసంగించారు. బీఆర్ఎస్ సభ్యులు గవర్నర్ ప్రసంగానికి నిరసన తెలుపుతున్నారు. తమ స్థానాల్లో నిలబడి నిరసన చేపట్టారు. గవర్నర్ తో అబద్ధాలు చెప్పిస్తున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళనల నడమ గవర్నర్ ప్రసంగం కొనసాగుతోంది. తెలంగాణ వార్తలుకాంగ్రెస్ ప్రభుత్వ ఆరు హామీలకు నిధులు కేటాయించాలని, చట్టబద్ధమైన మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సోమవారం గన్ పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నిరసన చేపట్టారు. రైతులకు రైతు బంధు సహాయం ఆలస్యం కావడం, పెరుగుతున్న అవినీతి వంటి రాష్ట్రాన్ని పీడిస్తున్న సమస్యలను లేవనెత్తుతామని బీఆర్ఎస్ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.




## పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సంబురాలు

**టీ మీడియా మార్చి 16, ముదిగొండ**
ముదిగొండ మండల కేంద్రంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం చేపట్టిన పీపుల్స్ మార్చి పాదయాత్ర చేసి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముదిగొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు 125వ జయంతి




**టీ.మీడియా,మార్చి16,చింతూరు:**
చింతూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగువారిపై తమిళుల నిరంకుశ వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో అమరణ నిరాహార దీక్ష ప్రారంభించారని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని సైతం త్యాగం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎమ్.శేఖర్, జి. వెంకట్రావు, డా.వై.పద్మ, ఎస్.అప్పనమ్మ, జి.హారతి,కె.శైలజ, ఎం. నాగ మోహన్, జి.సాయికుమార్, బి. శ్రీనివాసరావు, ఆర్. మౌనిక, కె.లక్ష్మీప్రసన్న కుమారి,ఆర్. కిరణ్మయి, కె. కీర్తి,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.